


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు





సంపుటి : 1 సంచిక : 285 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం శుక్రవారం 21 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 264 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM FRI 21 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur


## మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది

- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించిందన్న రాహుల్
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గిందని వ్యాఖ్య
- కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ

- మిగతా 2లో

## దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి..

### మన మధ్య బలమైన సహకారం అవసరం



- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్
- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన
- నీట్ రద్దు, డీలిమిటేషన్‌పై హామీ ఇవ్వాలని కేంద్రానికి డిమాండ్
- నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులను అమలు చేయాలని విజ్ఞప్తి

- మిగతా 2లో



## ప్రతిపక్షాలు గెలవవు.. అధికార పక్షాలే ఓడిపోతాయి..

### యువత తిరుగుబాటుపై ప్రకాశ్ రాజ్ కామెంట్స్!

పెన్ పవర్ డెస్క్:దేశ రాజకీయాల్లో యువతే కొత్త శక్తిగా మారుతోందని విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేరళలోని త్రిస్సూర్ లో ఏర్పాటు చేసిన డీవైఎఫ్ఐ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన ఉద్వేగభరితంగా ప్రసంగించారు. చీజుజు శ్నపత్రం లీకేజీపై యువత చేపట్టిన ఆందోళనలను

- మిగతా 2లో

## సోనియా గాంధీ ఆత్మకథ.. రాహుల్ భావోద్వేగ పోస్ట్



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జీవిత ప్రయాణంపై 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పేరిట రాసిన 544 పేజీల ఆత్మకథ నవంబరు 10న పాఠకుల ముందుకు రానుంది. తన మాతృమూర్తి జీవిత కథ పుస్తక రూపంలో రానున్న నేపథ్యంలో రాహుల్ గాంధీ

- మిగతా 2లో



## ట్రంప్‌ది 'ఆర్థిక ఉగ్రవాదం'.. ఓటమి తప్పదు

పెన్ పవర్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తమ దేశంపై ఆర్థిక యుద్ధం ప్రకటించడాన్ని ఇరాన్ తీవ్రంగా ఖండించింది. భారీగా అప్పులు, విపరీతంగా పెరుగుతున్న వడ్డీ ఖర్చుల వంటి స్వీయ సంక్షోభాల నుంచి దృష్టి మళ్లించే చర్యగా దీనిని పేర్కొంది. విఫలమైన విధానాలను కొనసాగించడం వల్ల ముందు కూడా ఓటమిని, ఇరాన్ ప్రజల శత్రుత్వాన్ని మూటగట్టుకోవడం తప్ప ఏమీ సాధించలేరని తెలిపింది. అమెరికా 'ఆర్థిక ఉగ్రవాదం'..

- మిగతా 2లో

# గ్రూప్-1పై విచారణకు మేము రెడీ..

## డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

## చంద్రబాబుకు జగన్ సవాల్



- లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్
- గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ హయాంలోనే జరిగాయని వెల్లడి
- హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరగలేదని, సిట్ దర్యాప్తుపై విమర్శలు

- మిగతా 2లో

ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

**నిజం మా వెంటనే.. న్యాయం కోసం పోరాడుతాం!**

ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షలో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు.




## మూడు రాష్ట్రాలను కలుపుతూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్..

### సీఎం చంద్రబాబు కీలక ప్రతిపాదన

- అమరావతి, బెంగళూరు, చెన్నైలను కుప్పం మీదుగా అనుసంధానం
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- విభజన సమస్యలను త్వరగా తేల్చాలని కేంద్రానికి విజ్ఞప్తి
- దక్షిణ మండల మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక సూచనలు

పెన్ పవర్ డెస్క్:దక్షిణ భారతదేశంలోని మూడు కీలక రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులను కలుపుతూ అత్యంత ప్రతిష్టాత్మకమైన బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. మూడు రాష్ట్రాల రాజధానులు, ప్రధాన పారిశ్రామిక కేంద్రాలైన అమరావతి, బెంగళూరు, చెన్నైలను అనుసంధానించే ఈ హై-స్పీడ్ రైలు ప్రాజెక్టును చేపట్టాలని ఆయన సూచించారు. ముఖ్యంగా తన నియోజకవర్గమైన కుప్పం మీదుగా ఈ కారిడార్ వెళ్లేలా ప్రణాళిక రూపొందించాలని కోరారు. గురువారం మహాబలిపురంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన జరిగిన దక్షిణ మండల మండలి సమావేశంలో చంద్రబాబు ఈ కీలక ప్రతిపాదనలు చేశారు. ఈ మూడు నగరాలు ఇప్పటికే పారిశ్రామికంగా, సాంకేతికంగా గణనీయమైన అభివృద్ధి సాధించాయని, వాటి మధ్య హై-స్పీడ్ రైలు మార్గం ఏర్పాటు చేస్తే రవాణా వ్యవస్థ బలోపేతమై ఆర్థికాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని

- మిగతా 2లో



## కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరం.. పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు

### పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

పెన్ పవర్ డెస్క్:మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుస్మిత చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. పార్టీలో ఎవరికి వారే అభ్యర్థులం అంటే కుదరదని అన్నారు. నిజామాబాద్ లో

- మిగతా 2లో

## జగన్ ఏపీపీఎస్సీ, డీఎస్సీ ఒకటే అనుకుంటున్నారు



పెన్ పవర్ డెస్క్: వైకాపా అధ్యక్షుడు జగన్ ఏపీపీఎస్సీ, డీఎస్సీ రెండూ ఒకటే అని అనుకుంటున్నారని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై 'ఎక్స్' వేదికగా లోకేశ్ పోస్ట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ పరీక్షలు నిర్వహిస్తుందో..

- మిగతా 2లో



## హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం

### హాజరైన సీఎంలు చంద్రబాబు, విజయ్ ,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

పెన్ పవర్ డెస్క్: కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో తమిళనాడులోని మామల్లపురం (మహాబలిపురం)లో దక్షిణ మండలి (సదరన్ కౌన్సిల్) సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశానికి ఏపీ సీఎం చంద్రబాబు, తమిళనాడు సీఎం విజయ్, కర్ణాటక

- మిగతా 2లో

## శాసనమండలిలో మంత్రి లోకేశ ప్రవేశపెట్టిన 5 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

- శాసనమండలిలో 5 కీలక బిల్లులు ప్రవేశపెట్టిన మంత్రి లోకేశ్
- విద్యా, గ్రంథాలయ, నైపుణ్య రంగాలకు సంబంధించిన బిల్లులు
- ఆమోదం పొందిన వాటిలో ప్రైవేటు స్కిల్ వర్సిటీల బిల్లు కూడా ఉంది



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 5 ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, మండలి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్యా, గ్రంథాలయ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సంస్కరణల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బిల్లులను రూపొందించింది.నేడు జరిగిన శాసనమండలి సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ బిల్లులను సభ ముందు ఉంచారు. మండలి ఆమోదించిన బిల్లులలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల సవరణ బిల్లు-2026,

- మిగతా 2లో

## రైతులకు యూరియా పంపిణీలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి!



**తాడేపల్లిగూడెం.పెన్ పవర్. ఆగస్టు 20** ప్రస్తుతం యూరియా కోసం అవసరమైన ఓటిపి భూమి యజమానికి రావడంతో కౌలు రైతులు యజమానిపై ఆధారపడాల్సి వస్తోంది. అలాగే, కొన్ని ప్రాంతాల్లో ఆర్కేబి ల ద్వారా, మరికొన్ని ప్రాంతాల్లో సొసైటీల ద్వారా యూరియా పంపిణీ జరుగుతోంది. ఈ భిన్న విధానాల వల్ల రైతుల్లో గందరగోళం ఏర్పడుతోంది.

అందుకే రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన, పారదర్శకమైన యూరియా పంపిణీ విధానం అమలు చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరాను.

పంటల మ్యాపింగ్ ఆధారంగా యూరియా అవసరాన్ని ముందుగానే అంచనా వేసి, రైతుల అవసరాలకు అనుగుణంగా తగినంత నిల్వలు సిద్ధం చేయాలని సూచించాను.కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూనే, కౌలు రైతుల వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన విధానాన్ని రూపొందించాలని గౌరవ మంత్రివర్యులను కోరాను అని అన్నారు.




## అభివృద్ధే లక్ష్యం, సంక్షేమమే ధ్యేయం... బొడ్డు



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు:20:**రాష్ట్ర ప్రభుత్వం పారదర్శక పాలన అందిస్తోందని రాజానగరం నియోజకవర్గ తెదేపా పార్టీ ఇంచార్జ్ మరియు రుడా చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి బోడ్డు వెంకటరమణ చౌదరి అన్నారు. గురువారం నాడు సీతానగరం మండలంలోని రఘుదేవపురం గ్రామంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు నియోజకవర్గంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇంటింటి ప్రచారానికి గ్రామ ప్రజలు విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గెడ్డం తిమ్మరావు, టిడిపి సీనియర్ నాయకులు గద్దె వెంకటకృష్ణ చౌదరి ( నళిని), ఓబులినేని కృష్ణ చైతన్య, సొసైటీ చైర్మన్ కాండ్రు శేఖర్, సంగన చిన పోసియ్య, కాండ్రు శ్రీనివాస్, తోర్రిగెడ్డ చైర్మన్ వేగి శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ దొండమూడి రవి, మండా రాంబాబు, గుర్రం ఉదయ్ భాస్కర్ రావు, దుద్దుపూడి శ్రీను, గద్దె నాని, తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గిరిజన గ్రామసభ తీర్మానాలతోనే ఇసుక రీచ్‌లకు మెటల్ క్వారీలకు అనుమతులు

- **ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి**
- **కలెక్టర్ కె.దినేష్ కుమార్**



**రంపచోడవరం, ఆగస్టు 20 (పెన్ పవర్):** పోలవరం జిల్లాలో ఇసుక రీచ్‌లు, మెటల్ క్వారీలకు అనుమతులు మంజూరు చేసే ముందు ఆయా గ్రామాల గిరిజనుల తీర్మానాలు, పీసా గ్రామసభ అనుమతులు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఇసుక ప్రజలకు సులభంగా, పారదర్శకంగా అందేలా చూడటంతో పాటు అక్రమ తవ్వకాలు, అనుమతులు లేకుండా ఇసుక తరలింపును కట్టడి చేయాలని సూచించారు.గురువారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో మైనింగ్, కాలుష్య నియంత్రణ శాఖల అధికారులు, మెటల్ క్వారీల యాజమాన్యంతో కలెక్టర్ కె.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, ఓఎస్డీ జావలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలో గొమ్ముకోయగూడెంలో మూడు, గుండాలలో రెండు, కన్నయ్యగూడెంలో రెండు, రాయన్నపేటలో ఒకటి చొప్పున మొత్తం ఎనిమిది ఇసుక రీచ్‌లను ప్రభుత్వం గుర్తించిందన్నారు. వీటికి అనుమతులు మంజూరు చేసే ముందు మైనింగ్, పోలీస్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా పరిశీలించి జాయింట్ నివేదిక సమర్పించాలని ఆదేశించారు.ఆయా గిరిజన గ్రామాలకు చెందిన సొసైటీలకే ఇసుక రీచ్‌లను మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇందుకు తప్పనిసరిగా పీసా గ్రామసభ తీర్మానాలు ఉండాలని స్పష్టం చేశారు. ఇసుక రీచ్‌ల మంజూరుకు సంబంధించి ఆయా గ్రామాల గిరిజనులతో వేలం ప్రక్రియ నిర్వహించాలని సూచించారు. రీచ్‌ల వద్ద లభ్యమయ్యే ఇసుక నిల్వలను శాస్త్రీయంగా అంచనా వేసి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

ఇసుక తవ్వకాలు నిర్దేశిత పరిమితుల్లోనే జరగాలని, పర్యావరణ నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఇసుక రవాణాలో అక్రమాలకు తావులేకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అనుమతులు లేకుండా ఇసుక తరలించే వాహనాలను అడ్డుకోవాలని ఆదేశించారు. రీచ్‌ల వద్ద భద్రత, వాహనాల రాకపోకల నియంత్రణ, వాహనాల రికార్డుల నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇసుక సరఫరా, నిల్వలు, రవాణాను సమన్వయంతో నిర్వహించాలన్నారు. ఇప్పటివరకు ఇసుక రీచ్‌ల కోసం వచ్చిన దరఖాస్తుల వివరాలను కూడా పరిశీలించారు. ఇసుక రీచ్‌ల ద్వారా వచ్చే జీఎస్టీ, లోడింగ్ చార్జీలు, గ్రామాల అభివృద్ధి, ఐటీడీఏకు వచ్చే ఆదాయ వివరాలను పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక బ్యాంకు ఖాతా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఇసుక రీచ్‌ల కోసం ఎన్ని సొసైటీలు ఉన్నాయో వివరాలు సమర్పించాలని సూచించారు.

**ఏపీ జెన్‌కోకు స్థానిక రీచ్‌ల నుంచి ఇసుక**

ఏపీ జెన్‌కోకు సుమారు 10 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం ప్రాంతంలోని ఇసుక రీచ్‌ల నుంచి ఇసుకను తరలిస్తుండటంతో ఎక్కువ దూరం రవాణా చేయాల్సి వస్తోందన్నారు. పోలవరం జిల్లాలోని స్థానిక ఇసుక రీచ్‌ల నుంచి ఏపీ జెన్‌కోకు ఇసుక సరఫరా చేసేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రీచ్‌ల మంజూరుకు నిబంధనల ప్రకారం నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

**మెటల్ క్వారీలపై నిబంధనలు పాటించాలి**

జిల్లాలో ప్రస్తుతం ఉన్న మెటల్ క్వారీల సంఖ్య, కొత్తగా వచ్చిన దరఖాస్తుల వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మెటల్ క్వారీకి సమీప గ్రామం నుంచి ప్రభుత్వ నిబంధనల ప్రకారం సుమారు కిలోమీటరు దూరం ఉండేలా చూడాలని తెలిపారు. క్వారీల్లో బ్లాస్టింగ్ నిర్వహించేందుకు తప్పనిసరిగా అనుమతులు పొందాలని స్పష్టం చేశారు.మెటల్ క్వారీల యజమానుల సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఉన్న క్వారీలు, ఆయా గ్రామాల్లో పరిస్థితులను పరిశీలించేందుకు ఆర్డీవో, ఎస్‌డీపీవో, కాలుష్య నియంత్రణ శాఖ అధికారులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించాలని ఆదేశించారు. బృందం నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఓవర్‌లోడ్ వాహనాలపై చర్యలు**

జిల్లాలో భారీ వాహనాలు, ఓవర్‌లోడ్‌తో ప్రయాణించే వాహనాలపై రవాణా శాఖ అధికారులు కఠినంగా పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇసుక, మెటల్ రవాణాలో నిబంధనల ఉల్లంఘనకు అవకాశం లేకుండా ఎక్కడికక్కడ తనిఖీలు నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి కృష్ణమూర్తి, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి రాజేష్ కుమార్, డీఈ శివ, సర్వే అధికారి కాళిదాస్, హరీష్, విజయ్, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## రంపయర్రంపాలెం హై స్కూల్ కి ఫిక్స్ డిపాజిట్ అందజేసిన షేక్ మర్ధం రఫీ



**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 20:-** ప్రతి సంవత్సరం రంప ఎర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థుల ప్రోత్సాహం నిమిత్తం గ్రామానికి చెందినటీడీపీ నాయకులు షేక్ మగ్దూం రఫీ 51,116 రూపాయలు స్థానిక రంపయర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఫిక్స్ డిపాజిట్ అందజేశారు.ఈ సందర్బంగా రఫీ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన మెరిట్ విద్యార్థులకు నగదు పారితోషికం అందచేయుటకు ఉపాధ్యాయులు పెదిరెడ్ల రాజు ప్రోత్సాహంతో పాఠశాల హెచ్ఎం కలుం అబ్బులుకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,కె లక్ష్మీనారాయణ,డి కిరణ్ బాబు, పీడీ రామకృష్ణ,పి సుబ్బారావు, మొదలగువారు పాల్గొన్నారు






## ప్రతిగృహములో ప్రతిఒక్కరూ దోమతెరలువాడాలి.

**-డాక్టర్,నీలుఫర్,వైద్యశాలసిబ్బంది.ఆశాలు**



**వి.ఆర్.పురం పెన్.పవర్.ఆగస్టు.20**

మండలంలోనిరేఖపల్లి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండిరేఖపల్లి,జంక్షన్,వరకుగురువారం ప్రభుత్వ వైద్యశాలడాక్టర్,నీలుఫర్,వైద్యశాలసిబ్బంది.ఆధ్వ ర్యంలోప్రపంచదోమలదినోత్సవంర్యాలీచేయడం జరిగింది.అనంతరంరేఖపల్లిరహదారిపైవైద్యశాల సిబ్బంది.ఆశాలుమానవహారంచేపట్టి,దోమలనివా రణగురించి ప్రతిజ్ఞచేస్తూ దోమకాటు పెనుముప్పు నెట్,కట్టుదోమపట్టు దోమతెరలువాడండి.దోమకా టునివారించండి.వేపాకు పొగదోమలకు సెగ నీటి నిలువలుదోమలకు ఆవాసాలు దోమ కాటు వద్దు, దోమతెరలు ముద్దుదోమల నియంత్రణ మనందరి బాధ్యత ప్రతి శు క్రవారం ఒక శుభ్రంవారం కావాలి.

అంటూనినాదాలుచేశారు.ప్రభుత్వవైద్యశాలడాక్టర్, నీలుఫర్,మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో ప్రతిగృహాల్లోచుట్టుప్రక్కలఎక్కడానీరునిలవకుండా చేయాలి.పనికిరాని,వస్తువులనుబోర్లించి,పెట్టాలని, ప్రతిఒక్కరూగృహములోదోమతెరలువాడాలని,పరి శు భ్రంగాఉండాని,అన్నారు.ఈసంవత్సరంకాలంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియాచికెన్,గున్యా, వంటి వ్యాధులు ఎక్కువగావచ్చేఅవకాశంఉందని, ప్రజలందరూతప్పకుండా పరిశు భ్రతనుపాటించాలి. పంచాయతీ వారిచే నీరునిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీలార్వాఆపరేషన్ చేయించండి.మలేరియా ప్రభావితగ్రామాలలోదోమలమందుపిచికారిచేయడం జరిగిందని,తెలిపారు.ఈకార్య క్రమంలోపిహెచ్ఎన్ భద్రకాళి,ఏఎన్ఎంలుచంద్రమ్మ,పార్వతి,లక్ష్మి,మహే శ్వరి,శశికళ,హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్,సతీష్,రత్తయ్య, సిహెచ్,ఓ పవన్ కళ్యాణ్,అనూష,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో మెనూ పక్కాగా అమలు చేయాలి





- **నాణ్యతలో రాజీ వద్దు.. నిర్లక్ష్యంగా వ్యవహరించే వెండర్లపై చర్యలు**
- **కలెక్టర్ కె.దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20:** పోలవరం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలు, కస్తూరిబా పాఠశాలలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు.గురువారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, విద్యాశాఖ, సివిల్ సప్లై, జీసీసీ అధికారులు, వెండర్లతో కలెక్టర్ కె.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ పీఓ సూరపాటి ప్రశాంత్ కుమార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం పాలు, గుడ్డు, అరటిపండు, చిక్కీ అందించాలని, వారానికి ఒకసారి తప్పనిసరిగా స్కిన్‌లెస్ చికెన్ అందించాలని సూచించారు. ప్రతి విద్యార్థికి రోజూ కనీసం 50 గ్రాముల బరువు ఉండే గుడ్డు, పెద్ద సైజు అరటిపండు అందేలా చూడాలని ఆదేశించారు.పాలు, గుడ్లు, అరటిపండ్లు, కూరగాయలు, బెల్లం, చిక్కీలు, చికెన్, ఇతర నిత్యావసర వస్తువుల సరఫరాపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత లేని ఆహార పదార్థాలను వార్డెన్లు, ప్రధానోపాధ్యాయులు వెంటనే తిరస్కరించి వెండర్లకు తిరిగి పంపాలని సూచించారు. నాణ్యత లోపాలు పునరావృతమైతే సంబంధిత వెండర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టడంతో పాటు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాణ్యత లేని సరఫరాలపై సంబంధిత వెండర్లకు ప్రధానోపాధ్యాయులు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు.

**బడి బయట పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి**

పోలవరం జిల్లాలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో చేరి మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి పాఠశాలల్లో చేర్పించే బాధ్యత సంబంధిత అధికారులపై ఉందన్నారు. విద్యార్థుల హాజరు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల లీప్ యాప్ ద్వారా తప్పనిసరిగా హాజరు నమోదు చేయాలని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, విద్యా కిట్లు, తల్లికి వందనం తదితర పథకాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు లీఫ్ యాప్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.విద్యార్థులకు పాఠ్యాంశాలు పూర్తిగా అర్థమయ్యేలా ఉపాధ్యాయులు అవసరమైన సందర్భాల్లో ఒకటికి రెండుసార్లు వివరించి బోధించాలని కలెక్టర్ సూచించారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అందించాలి**

జాయింట్ కలెక్టర్, రంపచోడవరం ఐటీడీఏ పీఓ సూరపాటి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ, ఆశ్రమ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు మెనూ అమలు చేయాలని అన్నారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు తాజాగా, నాణ్యంగా ఉండేలా అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులు, డిజిటల్ క్లాస్‌రూమ్‌ల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు సకాలంలో పాఠశాలలకు హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు.సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి జి. శ్రీరామ్‌మూర్తి, సివిల్ సప్లై డీఎం ఐ. రాజేశ్వరి, జీసీసీ డీఎం జయశ్రీ, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు కృష్ణమోహన్, జల్లి శంభుడు, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాసరావు, ముత్యాలరావు, సత్యనారాయణ, బాపిరాజు, ఏటీఓ బి. చిన్ని బాబు, మంగిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, వార్డెన్లు, వెండర్లు, విద్యాశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకం






**✷ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా గంగవరం, పిడతమామిడిలో అవగాహన ర్యాలీలు**

**గంగవరం, పెన్ పవర్ ఆగస్టు 20:** దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండటంతో పాటు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీడీవో లక్ష్మణరావు పిలుపునిచ్చారు. ప్రపంచ దోమల దినోత్సవాన్ని పురస్కరించుకుని గంగవరం, పిడతమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ దోమలు చిన్నవే అయినప్పటికీ వాటి ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులు ప్రజారోగ్యానికి పెద్ద ముప్పుగా మారుతున్నాయని అన్నారు. దోమల నియంత్రణ కేవలం వైద్య, ఆరోగ్య శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి కుటుంబం తమ వంతు బాధ్యతగా తీసుకున్నప్పుడే దోమల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టగలమని పేర్కొన్నారు. ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు, నీటి తొట్టెలు తదితర ప్రాంతాల్లో నీరు నిల్వ ఉంటే దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. ప్రతి శుక్రవారం "ఫ్రైడే--డ్రై డే" పాటిస్తూ ఇళ్లలో, పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలకు ప్రజలు సహకరించి పరిశుభ్రమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవాలని కోరారు. "దోమ పుట్టరాదు--దోమ కుట్టరాదు, చిన్న దోమ--పెద్ద ముప్పు" అనే నినాదాలతో నిర్వహించిన ర్యాలీలో దోమల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల కారణంగా మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, ఫైలేరియా (బోధకాలు), మెదడు వాపు వంటి వ్యాధులు సంభవించే అవకాశం ఉందని వైద్య సిబ్బంది వివరించారు. వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అనంతరం దోమల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై ప్రతిజ్ఞ నిర్వహించారు. ప్రజలు తమ ఇళ్లతో పాటు చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీటి నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో గంగవరం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుష్మ, పిడతమామిడి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ బాలాజీ, సీహెచ్‌ఓ మేరీ, ఎస్‌యూఓ సూరిబాబు, పీహెచ్‌ఎన్ లక్ష్మమ్మ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం నిర్వహించిన సి.హెచ్.సి వైద్యులు...

అడ్డతీగల, పెన్ పవర్, ఆగస్టు20;ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అడ్డతీగల





మండలం ఎల్లవరం మరియు దుప్పులపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు ర్యాలీ, ప్రతిజ్ఞ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఈ ర్యాలీ లో
దోమ పుట్టరాదు --దోమ కుట్టరాదు,
చిన్న దోమ -పెద్ద ముప్పు
అనే నినాదాల తో ర్యాలీ కొనసాగింది. అంతరం మానవహారం నిర్వహించారు. మరియు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత, నీటి నిల్వలు లేకుండా ప్రతి వారం, ఫ్రైడే డ్రై డేగా పాటించాలని కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లు సూచించారు.
దోమల వలన మలేరియా డెంగు, చికెన్ గున్యా,బోధకాలు, మెదడు వాపు వంటి వ్యాధులు సంబవించుననీ , కార్యక్రమంలో పాల్గొప్రజలకు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలొ డాక్టర్ దివ్య దుప్పులపాలెం, డాక్టర్ దేవి ప్రియాంక ఎల్లవరం, ఎస్ .లక్ష్మణరావు, పి .శ్రీనివాసరావు, మరియు వైద్య సిబ్బంది, ఆశ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మంత్రితో ఎమ్మెల్యే భేటీ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఆగస్టు 20;** రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు గురువారం అమరావతిలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గం లోనే గిరిజన గ్రామాల్లో రహదారులు, త్రాగనీరు, విద్య, వైద్యం, మౌలిక వసతులు తదితర రంగాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారని తెలిపారు. కె ఆర్ పురం ఐటీడీఏ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు గిరిజన ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలను మంత్రి దృష్టికి తీసుకు వెళ్లినట్టు తెలిపారు. సంబంధిత అంశాలను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి సంధ్యారాణి హామీ ఇచ్చారని తెలిపారు. దీంతో పోలవరం నియోజకవర్గం లోని గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభించనుందని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు.

## ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి



**✷ 18 ఏళ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలి**
**✷ కలెక్టర్ కె.దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20:** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలవరం జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) వివేక్ యాదవ్ అధికారులను ఆదేశించారు. అమరావతి సచివాలయం ఐదో బ్లాక్ నుంచి గురువారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పోలవరం జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, ఓఎస్డీ డి.జావలి రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం నుంచి పాల్గొన్నారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ కె.దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు, బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు) ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల గుర్తింపు, మౌలిక సదుపాయాల కల్పన, భద్రతా ఏర్పాట్లపై అధికారులు చేపడుతున్న చర్యలను కలెక్టర్ వివరించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో పురోగతి, జాబితాలోని లోపాల సవరణ, ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తుల పరిష్కారం, కొత్త ఓటర్ల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన గుత్తి కోయ ప్రజల ఓటరు నమోదుపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజల తీర్మానాలు, పంచనామాలు, ఇతర అవసరమైన ఆధారాలను పరిశీలించి, అర్హతలకు అనుగుణంగా ఒక్కొక్క కేసును క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం ఓటర్ల జాబితాలో నమోదుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ఎలాంటి అర్హులైన ఓటరు పేరు మిస్ కాకుండా, అనర్హుల పేర్లు జాబితాలో చేరకుండా నిబంధనల ప్రకారం జాగ్రత్తగా పరిశీలన చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.

# దోమల నిర్మూలనకు సమష్టి కృషి అవసరం




**✷ ప్రతి గ్రామాన్ని దోమల రహితంగా మార్చడమే లక్ష్యం**
**✷ కలెక్టర్ కె.దినేష్ కుమార్**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20:** పోలవరం జిల్లాలో ప్రతి గ్రామాన్ని దోమల రహితంగా మార్చేందుకు ప్రజలు, పంచాయతీలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. మలేరియా దోమల నిర్మూలన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ దోమల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రంపచోడవరం ఐటీడీఏ సమావేశ మందిరంలో దోమల నివారణ, హెచ్‌ఐవీ--ఎయిడ్స్‌పై అవగాహన కల్పించే వాల్‌పోస్టర్లను కలెక్టర్ కె.దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.సరిత, డీఎంవో భాస్కర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలవరం జిల్లాలోని మారుమూల గ్రామాల్లో దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో మలేరియా నివారణకు స్ప్రేయింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, అవసరమైన ప్రాంతాల్లో ఫాగింగ్ చేపడుతున్నట్లు చెప్పారు. గ్రామాల్లో చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి తొలగించాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే మలేరియా, డెంగీ, చికున్‌గున్యా వంటి వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటిని దోమల నుంచి రక్షించడమే లక్ష్యంగా ప్రజలు, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. దోమల ఉత్పత్తికి కారణమయ్యే నీటి నిల్వలు, మురుగునీటి కుంటలను తొలగించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.

**ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి**

పోలవరం జిల్లాను ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దే బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా యువతలో హెచ్‌ఐవీ--ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించడం, వ్యాధిపై ఉన్న అపోహలను తొలగించడం, నివారణ చర్యలపై చైతన్యం కల్పించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. హెచ్‌ఐవీ సోకిన వ్యక్తులను దూరంగా ఉంచకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, సమాజం వారికి అండగా నిలవాలని, ఎలాంటి వివక్ష చూపకూడదని సూచించారు. ముఖ్యంగా కళాశాల స్థాయిలో యువతకు హెచ్‌ఐవీపై శాస్త్రీయమైన, సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతలో హెచ్‌ఐవీ--ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కల్పించే వాల్‌పోస్టర్లను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నీలిమ, హాసిని, సత్య, సతీష్, లావణ్య, అపర్ణ, శాంతిశ్రీ, సబ్‌యూనిట్ అధికారులు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బేస్ స్కూల్ లో అడ్డతీగల సీఐ గజేంద్ర కుమార్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం...






**అడ్డతీగల,పెన్ పవర్, ఆగస్టు 20:** గురువారం అడ్డతీగల మండలం వేటమామిడి గ్రామంలో బేస్ స్కూల్ ను అడ్డతీగల సీఐ ఎం. గజేంద్ర కుమార్ సందర్శించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా భద్రత, సైబర్ క్రైమ్, రోడ్డు భద్రత మరియు రోడ్డు ప్రమాదాల గురించి పూర్తిస్థాయిలో వివరించారు. అలాగే గంజాయి వంటి మాదకద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనారోగ్యాలు వాటి వల్ల కలిగే ఇబ్బందులు గురించి సీఐ గజేంద్ర కుమార్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళా భద్రతపై ఉన్న చట్టాల గురించి విద్యార్థిని, విద్యార్థులకు వివరించారు. అలానే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సీఐ సూచించారు. ఈ కార్యక్రమంలో బేస్ స్కూల్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ స్థలం ఇస్తే సరి లేదా న్యాయపోరాటం

**మీడియా సమావేశంలో పోతుల వీరాస్వామి వ్యాయామ కళాశాల స్థలం బాధితులు**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20:**
గోదావరి గట్టు వై ఎం వి ఏ హాలు యాజమాన్యం కబ్జా చేసిన స్థలం కార్పొరేషన్ దే నని, గత 70 సంవత్సరాలు గా ఆ స్థలంలో వ్యాయామ కళాశాల నిర్వహించు కుంటున్నామని పోతుల వీరాస్వామి వ్యాయమ కళాశాల నిర్వాహకులు తెలిపారు. నిర్వాహకులు వారధి వెంకటరమణ, కిరణ్ రెడ్డి, సరగాడ శ్రీలక్ష్మి, జక్కల సాయి ప్రసాదు, దొరబాబు, వీర్రాజు తదితరులు స్థానిక ప్రెస్ క్లబ్లో గురువారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారధి వెంకటరమణ మాట్లా డుతూ, ఈ స్థలం పై వై ఎం వి ఎ తోపాటు, తమకు చట్టబద్ధ హక్కులు లేవన్నారు. అయితే, తాము ఈ స్థలానికి మున్సిపల్ కార్పొరేషన్ కు పన్ను , విద్యుత్ బిల్లు చెల్లిస్తున్నామని స్పష్టం చేశారు. పూర్వీకుల నుంచి రెజ్లింగ్, బాక్సింగ్ శిక్షణకు వినియోగించుకునే వారమని తెలిపారు. గత 15 సంవత్సరాలుగా వినియోగించకపోవడం తో స్థానిక ఎమ్మెల్యే అండతో వై ఎం వి ఎ ఈ స్థలాన్ని కబ్జా చేసిదన్నారు. పక్కనే ఉన్న సులభ కాంప్లెక్స్ స్థలాన్ని కూడా కబ్జా చేసి, హోటల్ నిర్మాణం చేసిందన్నారు. తమ స్థలం తమకు కావాలని, లేని యెడల ప్రత్యామ్నాయంగా మరొక స్థలం కేటాయిస్తే తాము పరిశీలిస్తామన్నారు. తమకు అన్యాయం జరిగితే కోర్టుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ స్థలంతో (కళాశాల) ఎలాంటి సంబంధం లేని పడాల శీను అలియాస్ కందకం శ్రీను అనే వ్యక్తికి రూ.11 లక్షల రూపాయలు ఇచ్చి తనపై



భౌతిక దాడి చేయించారని వాపోయారు. ఈ నగదు పై ఆదాయపు పన్ను శాఖ అధికారులు విచారణ జరిపించాలని డిమాండ్ చేసారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి పరామర్శ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20:** స్థానిక 50వ డివిజన్ దుర్గా నగర్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాన్ని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పరామర్శించారు. స్థానిక నాయకుల ద్వారా అగ్ని ప్రమాద ఘటన గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ఘటన స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబానికి తక్షణ సాయంగా నిత్యావసర వస్తువులు, వంట సామాగ్రిని అందజేశారు. అనంతరం అర్బన్ తహసీల్దార్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి, అగ్ని ప్రమాదంలో నష్టపోయిన కుటుంబానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అందాల్సిన నష్టపరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ భరోసా ఇచ్చారు.

## జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా తురకల నిర్మల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20:** జిల్లా మహిళా సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా సమైక్య అధ్యక్షురాలిగా తురకల నిర్మలను నియమించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు తురకల నిర్మల సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌ను తిలక్ రోడ్డులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమాఖ్య కార్యకలాపాలు, మహిళల అభివృద్ధి, స్వయం సహాయక సంఘాల బలోపేతం తదితర అంశాలపై చర్చించారు. తనను జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నుకున్నందుకు నిర్మల కృతజ్ఞతలు తెలిపారు. మహిళల సంక్షేమం, ఆర్థిక సాధికారత కోసం సమాఖ్య ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేస్తామని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే వాసును కలిసిన వారిలో దుర్గా, సావిత్రి, ఆదిలక్ష్మి, జయంతి ఉన్నారు.

## గాడాల పంచాయతీలో లక్షల విలువైన సామాగ్రి మాయం ?

- కార్యదర్శి లేక గుమస్తాదే హవా ప్రజా సమస్యలు గాలికి
- గ్రామం నిండా అక్రమ లేవట్లే
- ఆదాయానికి గండి




**రాజమహేంద్రవరం పెన్ పవర్, ఆగస్టు 20:**కొన్ని నెలలుగా గాడాల గ్రామపంచాయతీలో పూర్తిస్థాయి కార్యదర్శి లేకపోవడంతో సచివాల యంలోని గుమస్తా ప్రసాదు ఇష్టానుసారంగా వ్యవహరి స్తున్నారని స్థానిక ప్రజలు, ప్రజా సంఘాలు ఆరోపిస్తు న్నాయి. గ్రామంలో నలు దిక్కుల అక్రమ లేఔట్లు పుట్టగొడుగులుగా పట్టు కొస్తున్నాయి. వాటి నుంచి పంచాయతీకి రావాల్సిన ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుందని విమర్శలు వస్తున్నాయి. గ్రామంలో పంచాయతీ పాలకవర్గం పరిపాలన లేకపోవడంతో గ్రామంలోని కొందరు రాజకీయ నాయకులతో గుమస్తా కుమ్మక్కయి పాత పంచాయతీ కార్యాల యాన్ని కూలగొట్టి విలువైన సామాగ్రి, ఎంతోకాలంగా వినియోగం లేని పంచా యతీ కి సంబంధించిన పాత ట్రాక్టర్లు ,ఆటో రిక్షాల స్క్రాప్‌అనధికారంగా విక్రయించినట్లు ప్రజా సంఘాలు ఆరోపణలు చేస్తున్నాయి. పంచాయతీకి సంబంధం లేని ప్రైవేట్ వ్యక్తులు, గుమస్తా కలిసి లక్షలాది రూపాయలను స్వాహా చేశారని ఆరోపణలు వస్తున్నాయి. గత 20 సంవత్సరాలుగా ఇదే పంచాయతీలో గుమస్తా తిష్ట వేయడంతో గ్రామంలోని ప్రజా సమస్యలను పట్టించు కోవడం లేదని, పారిశుధ్యం, డ్రైనేజీల నిర్వహణ, అధ్వానంగా ఉందని, కొన్ని వీధుల్లో చీకటి రాజ్య మేలుతోందని, దళిత పేటలకు మంచినీరు నివ్వడం లేదని, స్థానిక రాజకీయ నాయకుని మాటే వేదవాక్యంగా గుమస్తా అమలు చేస్తున్నాడని ప్రజాన్యాయపోరాట సంఘం అధ్యక్షుడు పోసుపో యెహోషువా ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పంచాయతీ సచివాల యానికి వెళ్ళిన ఏ రోజు గుమస్తా కార్యాలయంలో ఉండరని, ఒకవేళ ఉన్న కార్యదర్శి లేరని, నిధులు లేవని, తానేం చేయలేనని నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని వాపోయారు. పాత పంచాయతీని కూలగొట్టేసారని విలువైన సామాగ్రిని, స్క్రాప్ ను గుమస్తా, స్థానిక రాజకీయ నాయకుడు కలిసి అమ్మేసుకున్నారని ఆరోపించారు. దీనిపై గుమస్తాను అడిగితే , ఇదంతా ఉన్నతాధికా రులకు తెలిసే జరిగిందని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారన్నారు. ఇటీవల వారం రోజులుగా ఎటువంటి అధికారికమైన సెలవు లేకుండానే వ్యక్తిగత పనుల కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లినట్లుగా తెలుస్తుంది. అయినా పంచాయతీకి పూర్తిస్థాయి కార్యదర్శిని నియమించాలని , 20 సంవత్సరాలుగా కార్యాలయంలో తిష్ట వేసి, అక్రమార్కులతో చేతులు కలిపి పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న బదిలీ చేయాలని ప్రజా సమస్యలను ప్రజా సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కు, జిల్లా పంచాయతీ ఉన్నత అధికారులకు యెయోషువా విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలో రెండు లెక్చర్ గ్యాలరీలను ప్రారంభించిన ఎంపీ పురందేశ్వరి





**మెడికల్ కాలేజీ పనులపై పురందేశ్వరి సమీక్ష**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20:**స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో నిర్మించిన రెండు లెక్చర్ గ్యాలరీలను ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తో పాటు కూటమి నాయకులతో కలిసి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి గురువారం ప్రారంభించారు.

అనంతరం నిర్మాణ దశలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ, పెండింగ్ పనులను వేగవంతం చేసి, విద్యార్థులకు మౌలిక వసతులనుఅందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. వీటిలో విజయనగరం, రాజమహేంద్రవరం, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల మెడికల్ కాలేజీలను పూర్తి చేసేందుకు సుమారు రూ.8,000 కోట్లను కేటాయించిం దన్నారు. రాజమహేంద్రవరం మెడికల్ కాలేజీ నిర్మాణానికి సుమారు రూ.450 కోట్ల నుంచి 465.75 కోట్ల వరకు వ్యయం చేయాలని నిర్ణయించిందన్నారు.

ఐదు మెడికల్ కాలేజీలతో పోలిస్తే ఈ మెడికల్ కాలేజీ పనులు వేగంగా సాగుతు న్నాయన్నారు. సుమారు 500 మంది విద్యార్థులకు సరిపడే బాలుర, బాలికల హాస్టల్ సామగ్రి అందు బాటులో ఉందన్నారు.

మెడికల్ సీట్లను పెంచడం, నాణ్యమైన వైద్య విద్యతో పాటు మెరుగైన వైద్య సేవలను అందించడం అవసరనన్నారు. విద్యార్థుల వసతి, భద్రత, కాలేజీ నిర్మాణ పనులు తదితర అంశాలపై దృష్టి సారించామన్నారు. సమస్యలను వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరిం చేందుకు కృషి చేస్తామ న్నారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, జీజీహెచ్‌పై కూటమి నాయకుల హాస్పిటల్ కమిటీ సభ్యులు, తాను పర్యవేక్షణ చేస్తున్నట్లు చెప్పారు. కొత్త బ్యాచ్ విద్యార్థులు చేరేలోపు ఏర్పాట్లు పూర్తి చేస్తామని చెప్పారు. నగ రంలోని అల్లూరి రామలింగయ్య హోమియోపతి కళాశాలలో ఎంపీ పురంధేశ్వరి చొరవతో కళాశాలకు చెందిన 23 పీజీ సీట్లను కాపాడుకోగలి గామని చెప్పారు. హోమియో పతి కళాశాలలో కోట్లాది రూపాయలతో మౌలిక వసతుల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు.

జీజీహెచ్‌కు అనుబంధంగా 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఎంపీ పురంధేశ్వరి దృష్టికి తీసుకెళ్లారు. పుష్కరాల సమయానికి రూ.100 కోట్లతో భవనం పూర్తి చేస్తామని చెప్పారన్నారు. . ఈ అంశంపై పురంధేశ్వరి స్పందిస్తూ.. 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పై ఎమ్మెలే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రంపచోడవరం వ్యవసాయ పాలిటెక్నిక్‌లో మిగిలిన సీట్లకు నోటిఫికేషన్



**26న ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలి**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20** : రంపచోడవరం మండలం ఇర్లపల్లి గ్రామంలో ఉన్న వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలలో 2026--27 విద్యా సంవత్సరానికి రెండు సంవత్సరాల వ్యవసాయ డిప్లమో కోర్సులో మిగిలిన సీట్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డా. డి. సుధాకరరావు తెలిపారు. ఈ కోర్సులో ప్రవేశం పొందేందుకు 10వ తరగతి ఉత్తీర్ణులు, ఇంటర్ ఉత్తీర్ణులు లేదా ఇంటర్‌లో ఫెయిల్ అయిన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆగస్టు 26న పశ్చిమగోదావరి జిల్లా మార్టేరు ప్రాంతీయ పరిశోధనా కేంద్రానికి హాజరు కావాలని సూచించారు. విద్యార్థులు ప్రవేశ ప్రక్రియకు అవసరమైన అన్ని ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలతో నిర్ణీత తేదీన హాజరు కావాలని ప్రిన్సిపల్ తెలిపారు. వ్యవసాయ రంగంలో డిప్లమో విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను గడువులోగాపరిష్కరించాలి






**కమిషనర్ రాహుల్ మీనా**

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20:**నగరపాలక సంస్థ పరిధిలో ఇన్ ప్రిన్సిపుల్ లేఅవుట్ ప్యాట్రన్(ఐపిఎల్పీ) ప్రక్రియ పూర్తయిన ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను నిర్దేశిత గడువులోగా పుష్కరించాలని కమిషనర్ రాహుల్ మీనా అధికా రులను ఆదేశించారు. గురువారం నగరంలోని గాదాలమ్మ నగర్లో పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఐపిఎల్పీలను తనిఖీ చేసి, పెండింగ్‌లో ఉన్న ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులను స్వయంగా పరిశీలించి, వాటి పురోగతిపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నిర్దేశిత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా లేఅవుట్లలో ఓపెన్ స్పేస్, ఎమినిటీస్, డ్రెయిన్లు , రోడ్ల వెడల్పును క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, లోపాలు లేదా అభ్యంతరాలు ఉంటే.. వాటిని స్పష్టమైన వివరాల తో రిమార్క్స్ నోట్ చేసి తదుపరి అనుమతుల కోసం పంపాలని స్పష్టం చేశారు. దరఖాస్తుల పరిష్కార ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, జాప్యానికి తావు ఉండకూడదని హెచ్చరించారు. దరఖాస్తులను క్రమబద్ధీకరించే క్రమంలో 'ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్' (ముందు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత) విధానాన్ని ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఆయన వెంట సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్.మూర్తి, ఏసీపీ కొండలరావు, ఇతర టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఉన్నారు.

# అక్రమ నల్లరాయి క్వారీలను నిలిపివేయాలి





- **ఐటీడీఏ ఎదుట ఆదివాసీ రైతుల భారీ ధర్నా**
- **విచారణ జరిపి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ**

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20:** పోలవరం జిల్లా గంగవరం మండలం జగ్గంపాలెం పంచాయతీ పరిధిలోని ఓజాబంద గ్రామంలో కొనసాగుతున్న నల్లరాయి (బ్లాక్ గ్రానైట్) క్వారీలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ ఆదివాసీ రైతులు, గ్రామస్థులు గురువారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. గ్రామసభ అనుమతులు లేకుండా మైనింగ్ నిర్వహిస్తున్నారని ఆరోపిస్తూ బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. క్వారీల్లో భారీగా బ్లాస్టింగ్‌లు నిర్వహించడం వల్ల ఇళ్లు బీటలు వారుతున్నాయని, పంట కాలువలు ధ్వంసమవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కొండలపై నుంచి భారీ బండరాళ్లు దొర్లిపడటంతో సుమారు 20 ఏళ్లుగా పెంచుకుంటున్న జీడిమామిడి తోటలు దెబ్బతిని తమ జీవనోపాధికి నష్టం వాటిల్లుతోందని తెలిపారు. గిరిజనుల భూములు, జీవన భద్రతకు ముప్పు ఏర్పడుతున్నందున క్వారీలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.

**గ్రామసభ అనుమతులు లేకుండా క్వారీలు వద్దు**

గ్రామసభ ఆమోదం లేకుండా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించడం సరికాదని బాధితులు పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు, మైనింగ్ నిర్వాహకులతో కుమ్మక్కై గిరిజనులను బెదిరిస్తున్నారని, తప్పుడు సంతకాలు సేకరించి అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గతంలో క్వారీలకు వ్యతిరేకంగా సంతకాలు చేసిన కొందరు ప్రస్తుతం తమ వైఖరి మార్చుకున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పీసా గ్రామసభలో మెజారిటీ అభిప్రాయం పేరుతో బాధిత గిరిజన రైతుల హక్కులను, వారి జీవనోపాధిని విస్మరించకూడదని కోరారు.

**కలెక్టర్ హామీతో ఆందోళన విరమణ**

ధర్నా విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆందోళన ప్రదేశానికి చేరుకుని బాధిత రైతులతో మాట్లాడారు. గిరిజనులు తమ సమస్యలను వివరించి వినతిపత్రం అందజేశారు. అక్రమ మైనింగ్‌పై పూర్తిస్థాయి విచారణ జరిపి, వాస్తవాలను పరిశీలించి తగిన న్యాయం చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చారు. దీంతో బాధితులు ఆందోళనను విరమించారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతులు చెడెం మరియమ్మ, పాతర చిన్నకానయమ్మ, చోడి కాంతమ్మ, ఏక పాండు దొర, ఉగ్గిరాల బుల్లబ్బాయి, చెడెం సంకూరుదొర, కుంజం లక్ష్మణరావు దొర, చోడి దొరబాబు దొర తదితరులు పాల్గొన్నారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పీట ప్రసాద్, కంగాల అబ్బాయి దొర, చోడి ఏడుకొండలరావు మద్దతు తెలిపారు. గిరిజనుల భూములు, కొండలు, జీవనోపాధికి రక్షణ కల్పించి బాధితులకు పూర్తి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.

# అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి నేడే ఆఖరి రోజు

**వై రామవరం /గుర్తేడు, పెన్ పవర్, ఆగస్టు 20 :** వై. రామవరం, గుర్తేడు మండలాల్లో అకాడమిక్ ఇన్స్ట్రక్టర్లుగా అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి నేడే ఆఖరి రోజు అని ఎంఈఓ 2 జోగేశ్వరరావు తెలిపారు.

ఆయన తెలిపిన వివరాల ప్రకారం వై.రామవరం మండలంలో చింత కర్రపాలెం, పెదవులెంపాడు, ఎర్రం రెడ్డిపాలెం, పుట్టపల్లి, జంగాల తోట, కే. ఎర్రగొండ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కొక్కరు చొప్పున నియమించుటకు నిర్ణయించడం జరిగిందన్నారు. అదేవిధంగా గుర్తేడు మండలంలో బచ్చులూరు లో రెండు, పాలగడ్డ, కొత్తూరు ఒకటి అకడమిక్ ఇన్స్ట్రక్టర్ల గా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు పదివేల రూపాయలు చొప్పున గౌరవ వేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు.

# పీవీటీజీల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట





* మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి
* నీతి తారా వ్యవస్థతో డేటా ఆధారిత పర్యవేక్షణ

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్ ఆగస్టు 20:** పోలవరం జిల్లాలోని ప్రత్యేకంగా బలహీన గిరిజన తెగలు అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాం అధికారి కె. లవన్‌రెడ్డి తెలిపారు. పీవీటీజీ గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, జీవనోపాధి, సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.

రంపచోడవరం మండలం పందిరిమామిడి జంక్షన్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం సమావేశ మందిరంలో గురువారం 16 ప్రభుత్వ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, సంబంధిత మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కె. దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ సురపాటి ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా లవన్‌రెడ్డి మాట్లాడుతూ పీవీటీజీ ప్రాంతాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించి, అవసరమైన చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

**నీతి తారా వ్యవస్థపై శిక్షణ**

భారత ప్రభుత్వం, నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నీతి తారా శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిందన్నారు. ఈ వ్యవస్థను ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో సమర్థవంతంగా ఎలా వినియోగించాలి, పీవీటీజీల అభివృద్ధికి డేటాను ఎలా ఉపయోగించుకోవాలనే అంశాలపై అధికారులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. డేటా సేకరణ, సమర్పణ, పర్యవేక్షణ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని ట్రాక్ చేయడం తదితర అంశాలపై అధికారులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సేకరించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకుని అభివృద్ధి కార్యక్రమాల అమలును పర్యవేక్షించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని తెలిపారు.

**మూడు ఆస్పిరేషనల్ బ్లాకుల్లో వినియోగం**

వై.రామవరం, గంగవరం, మారేడుమిల్లి ఆస్పిరేషనల్ బ్లాకులకు సంబంధించిన నీతి తారా వ్యవస్థలు ఇప్పటికే అందుబాటులోకి వచ్చాయని లవన్‌రెడ్డి తెలిపారు. ఆయా మండలాల్లోని పీవీటీజీ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించడం, ప్రభుత్వ పథకాల అమలును పర్యవేక్షించడం, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం కోసం ఈ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు తెలిపారు. పీవీటీజీ ప్రాంతాల్లో విద్య, వైద్యం, పోషణ, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, వ్యవసాయం, జీవనోపాధి వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో పశుసంవర్ధక శాఖ డీడీ షేక్ అహ్మద్ షరీఫ్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. పి. సరిత, డీఆర్‌డీఏ పీడీ డా. దాసరి రత్నాకర్‌రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ్మోహన్‌రావు, పీడీ ఐసీడీఎస్ కె. ఉమా, డీడీఓ వెంకటనారాయణ, సీపీఓ వెంకటరావు, ఎంపీడీవోలు లక్ష్మణరావు, వి.వి. శ్రీనివాసరావు, డీపీఎం దుర్గాప్రసాద్, సీడీపీవోలు క్రాంతికుమారి, ప్రత్యూష, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికుమార్, ఎంఈఓలు శ్రీనివాసరావు, ముత్యాలరావు, ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ లోచల హేమ మాధురి, నీతి తారా మాస్టర్ ట్రైనర్లు నర్సింగ్ దాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో అన్ని వ్యవసాయ ఇన్‌పుట్స్







* వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల సాగుపై రైతులకు అవగాహన
* ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు

**గంగవరం, పెన్ పవర్ ,ఆగస్టు 20:** రైతులకు అవసరమైన అన్ని రకాల వ్యవసాయ ఇన్‌పుట్స్‌ను బీఆర్‌సీ కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని నార్త్ కోస్టల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాబురావు నాయుడు సూచించారు. పోలవరం జిల్లా గంగవరం మండలం మొల్లేరు గ్రామంలో నిర్వహించిన బీఆర్‌సీ పాయింట్ పర్సన్ల రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్‌సీ కేంద్రాల్లో వివిధ రకాల కషాయాలు, ద్రావణాలు, దేశీ విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు రైతులకు సులభంగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావం వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పోలవరం జిల్లా డీపీఎం రోబిన్ సుదర్శన్ మాట్లాడుతూ రైతులు సాధ్యమైనంత వరకు దేశీ విత్తనాలను వినియోగించాలని సూచించారు. రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ వ్యవసాయ నమూనాలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ఇన్‌పుట్స్‌ను స్థానికంగా తయారు చేసే విధానంపై దృష్టి పెట్టాలని తెలిపారు. బీఆర్‌సీ పాయింట్ పర్సన్లు కషాయాలు, ద్రావణాలు, విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. చింతూరు డీపీఎం మాట్లాడుతూ వాతావరణ మార్పుల కారణంగా తక్కువ వర్షపాతంలోనూ సాగు చేసుకునే పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. పంటల ఎంపికలో స్థానిక వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా మొల్లేరు గ్రామంలో ఏర్పాటు చేసిన ఏటీఎం మోడల్, సాగో మోడల్, అలాగే మామిడి తోటలోని పీఎండీఎస్ నమూనాలను అధికారులు సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఎంటీఎస్, డీఎంఎంటీఎస్, ఎఫ్‌ఎంటీఎస్, బీఆర్‌సీ పాయింట్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికుసమస్యలతో కూడినవినతిపత్రం అందజేత





* మాకు న్యాయంచేయండి.అంటున్ననిర్వాసితులు
* టిడిపిపార్టీమండలఅధ్యక్షులు బొర్రా నరేష్,కుమార్,
* మండలకూటమినాయకులుపోలవరంనిర్వాసితులు

**వి.ఆర్.పురం**

**పెన్.పవర్.ఆగస్టు.20:**రాష్ట్రజలవనరులశాఖ మంత్రినిమ్మలరామానాయుడు కువడ్డిగూడెంని ర్వాసితులుమండలటీడీపీఅధ్యక్షులు బొర్రానరేష్,కుమార్,మండలకూటమినాయ కులు ఆధ్వర్యంలోసమస్యలతోకూ డినవినతిపత్రాన్నిఅంద జేశారు.కొత్తపల్లిఆం ".అండ్.ఆర్.కాలనీస్థలం,ఉపాధి, తాగునీటిసమస్యలపైమంత్రిదృష్టికితీసుకెళ్లిన, నిర్వా సితులుప్రత్యామ్నాయప్రాంతంలోపునరావాస కాల నీఏర్పాటుచేయాలని, కోరారు.పోలవరంప్రాజెక్టుని ర్మాణంకారణంగా నిర్వాసితులైన వడ్డిగూడెంగ్రామ ప్రజలుతమపునరావాస,సమస్యలపరిష్కారంక ోసం గురువారంఅమరావతి లోరాష్ట్రజలవనరులశాఖ మంత్రినిమ్మల రామానాయుడును, బొర్రానరేష్,కు మార్,గ్రామస్తులుతమస మస్యలనువివరించా రు. వడ్డిగూడెం గ్రామనిర్వాసితులకోస ంకొత్తపల్లిప్రాంతంలో ఆర్అండ్ఆర్, కాలనీనిర్మాణానికిసేకరించిన,భూమి తమకుఅనుకూలంగా లేదని,గ్రామస్తు లుమంత్రిదృష్టి కితీసుకెళ్లారు. అక్కడఉపాధిఅవకాశాలు,తాగునీటి సౌకర్యం,జీవనోపాధికి అవసరమైన, వనరులుసక్రమం గాలేవని,వివరించారు .పునరావాసంపేరుతోతమను ఉపాధి,మౌ లికసదుపాయాలకు,దూరంగాఉన్నప్రాం తానికితరలిస్తేభవిష్యత్తులోతమకుటుంబాలుతీ వ్రఇ బ్బందులు ఎదుర్కోవాల్సివస్తుందని,ఆవేదన వ్యక్తం చేశారు.తమగ్రామప్రజల జీవనపరిస్థితులనుదృష్టిలో ఉంచుకుని,తాడ్వాయి,తిరువూరు,ప్రాంతంలో ప్రత్యా మ్నాయంగాఆర్అండ్ఆర్, కాలనీఏర్పాటుచేసి,అక్కడే తగినమౌలికసదుపాయాలతోపాటుఉపాధిఅవ కాశా లనుకల్పించాలని,మంత్రి నిమ్మలరామానాయుడిని నిర్వాసితులుకోరారు. పునరావాసంకేవలంగృహాలు నిర్మించిఇవ్వడంతోపూర్తికాదని,నిర్వా సిత కుటుంబా లకుభవిష్యత్తులోజీవ నోపాధికొనసాగేలా ఉపాధిఅవ కాశాలు తాగునీరు,రహదారులుతదితర సౌకర్యాలు కల్పించాలని,స్పష్టం చేశారు.వడ్డిగూడెంని ర్వాసితులు వివరిం చిన,సమస్యలను మంత్రి నిమ్మల రామానాయు డుసానుకూలంగావిన్నారని, నిర్వాసితులను అన్నివిధా లాఆదుకుంటామని హామీఇచ్చినట్లుగ్రామస్తులుతెలి పారు. తమసమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందనేఆశాభావాన్నివారు వ్యక్తంచేశారు. రంపచోడవరంఎమ్మెల్యే మిర్యాల శిరీషాదేవి,వడ్డి గూడెంనిర్వాసితులసమస్యలపైస్పందిస్తూ,క్షేత్ర స్థా యిలోపరిస్థితుల నుస్వయంగాపరిశీలించి,నిర్వాసి తులకున్యాయంజరిగేలాచర్యలుతీసుకుంటావ ని హామీఇచ్చినట్లుగ్రామ స్తులుతెలిపారు.ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు కలిసితమసమస్యలకు,మంచిపరిష్కారం చూపాలని, వడ్డిగూడెం నిర్వాసితులుతదితరులుకోరారు

## కాయిర్ బోర్డ్ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మెప్మా పిడి టి. కనక రాజు







**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఆగస్టు 20’** స్థానిక బొమ్మూరు , మెప్మా కార్యాలయము నందు కాయిర్ బోర్డ్ వారి ఆధ్వర్యములోమంగళవారం, బుధవారం మెప్మా డి.ఆర్.డి.ఏ సభ్యులకు రెండు రోజులు అవగాహన శిక్షణ కార్యాక్ర నిర్వహిం చడం జరిగినది . స్వయం సహాయక సంఘాల మహిళలు చిన్న స్థాయి వ్యాపారాలను ప్రారంభించి, ప్రభావవంతమైన వ్యాపారవేత్తలుగా ఎదగాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన “ఒక కుటుంబం – ఒక వ్యాపారవేత్త ” విజన్‌లో భాగంగా కాయిర్ బోర్డ్ వారి పథకాలు వారి సేవలు సద్వినియోగము చేసుకోని మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కీలక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కాయిర్ బోర్డ్ ప్రధాని ఉపాధి సృష్టి కార్యక్రమము సాంప్రదాయ పరిశ్రమల పుణరుద్దరణ కోసం నిధి పథకము) కాయిర్ వికాస్ యోజన) ఆవిష్కరణ, గ్రామీణ పరిశ్రమ పారిశ్రామిక వేత్తల ప్రోత్సాహ పథకము క్రింద కొత్త యూనిట్లు ఏరాటు చేసుకోవాలని తెలిపారు,

రెండు రోజుల అవగాహన శిక్షణ అనంతరము , గురువారము సభ్యులు అందరు పసలపూడి గ్రామ ఉత్పత్తులు సందర్శనకు హాజరు కావలసినదిగా తెలిపారు, ఇవి కాక కాయిర్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం నందు అందిస్తున్న ఉచిత శిక్షణా కోర్సులు మహిళలు వారి కుటుంబ సభ్యులు వినియోగించుకోవాలని సూచనలు చేసారు.

శిక్షణ , యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలనుకునే మహిళలు కాయిర్ బోర్డ్ ప్రాంతీయ కార్యాలయము , స్వరాజ్ నగర్, ధవళేశ్వం వారిని సంప్రదించాలని సూచించారు. “ఒక కుటుంబం--ఒక వ్యాపారవేత్త” విజన్‌ను సమర్థవంతంగా అమలు చేసి లక్ష్యాలను పూర్తి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాయిర్ బోర్డు అధికారులు పవన్ కిరణ్, ఏ.ఆర్.ఓ , కుషన్ , ప్రొఫిసర్ ఇంచార్జ్, జిల్లా ఎంప్లాయి మెంట్ నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీమతి సి.హెచ్ శిరీష, రతన్ టాటా సి.ఇ.ఓ, షరీఫ్, ఇండస్ట్రియల్ అధికారులు మెప్మా, డి.ఆర్.డి.ఏ జిల్లా సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు పాల్గొన్నారు.

## మాతృమూర్తి జ్ఞాపకార్థం కుమారులు గండిపోశమ్మ అమ్మవారికి వెండి కవచం సమర్పణ



**తాళ్ళపూడి, పెన్ పవర్, ఆగస్ట్ 20:**తాళ్ళపూడి మండలంలో ఎంఈఓగా సేవలందించి, రిటైర్మెంట్ తరువాత కూడా గ్రామంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించిన స్వర్గీయ సిరిపురపు కనకమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు భీమునిపట్నంలో ఏఎన్ఐటీఎస్ మెడికల్ కాలేజ్ సిఈఓ డాక్టర్ సిరిపురపు చంద్రశేఖర రెడ్డి, సుజాత దంపతులు, ప్రముఖ వ్యాపారవేత్త సిరిపురపు మదన్ మోహన్ రెడ్డి, సుజన దంపతులు గండిపోశమ్మ అమ్మవారికి భారీ విరాళాన్ని అందజేశారు. 5 కిలోల వెండి అమ్మవారికి ఆలయ కమిటీకి సమర్పించారు. దీనితో అమ్మవారికి వెండి కవచం చేయించి, ఈ వెండి కవచాన్ని రాబోయే దసరా ఉత్సవాల నాటికి అమ్మవారికి అలంకరించేలా అందిస్తామని దాతలు సిరిపురపు మదన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సుంకవల్లి వెంకటేశ్వరరావు, ఆలయ ఈఓ వెంకటలక్ష్మి, టీటీడీ సీనియర్ నాయకులు వట్టికూటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com


# వరలక్ష్మీ వ్రతం కోసం గోకవరంలో రద్దీగా ఉన్న పూల మార్కెట్





**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 20:–** నేడు వరలక్ష్మి వ్రతం మహిళలకు ఎంతో ప్రత్యేకమైన ప్రాముఖ్యత కలిగిన రోజు ఈ వ్రతం నాడు ప్రత్యేక పూజలు నిర్వహిస్తే తమ మాంగల్యం ఆరోగ్యకరంగాను కుటుంబం క్షేమంగాను అష్టైశ్వర్యాలతో ఉంటారని ఒక నమ్మకంతో ప్రతి హిందూ మహిళ ప్రత్యేకమైన నిష్టతో ఈ వరలక్ష్మీ వ్రతం చేస్తారు. దీనికి సంబంధించి గురువారం గోకవరంలోని పలు పూలు పండ్ల దుకాణాలు మహిళలతో కిటకిటలాడాయి.దీనితో పూలు పండ్లు ధరలు ఆకాశానంటాయి సాధారణ గృహిణి వరలక్ష్మి వ్రతం పూజ నాచరించడానికి పూలు పండ్లు కూడా కొనాలంటే పదిసార్లు ఆలోచించి తప్పనిసరి పరిస్థితిలో కొనుగోలు చేశారు. ఇక వరలక్ష్మీ వ్రతం అంటే ప్రతి మహిళా ఎంతో కొంత కనీసం అరగ్రాము బంగారం కొనుక్కోవాలని ఒక మంచి పట్టుదలతో సంవత్సరం అంతా ఎదురు చూస్తారు అటువంటి మహిళలకు కూడా బంగారం కొనుక్కునే అంత అవకాశం లేకుండా బంగారం ధరలు గత సంవత్సర కాలంగా ఆకాశాన్ని అంతటములతో ఎంతోమంది మహిళలు బంగారం కొనుగోలు చేసుకోలేక సరైన పనులు లేక ఇబ్బంది పడ్డారు. వచ్చే ఈ సంవత్సరంలోనైనా అతల్లి కరుణించి మా కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కేలాగా ఆశీర్వాదం చేయాలి తల్లి అంటూ ప్రత్యేక పూజలు చేయడానికి సిద్ధపడ్డారు.

# కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ఆగస్టు 22న ప్రత్యేక 22-ఏ మేళా



**కొవ్వూరు, పెన్ పవర్, ఆగస్ట్ 20:**కొవ్వూరు డివిజన్ పరిధిలో 22–ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 22వ తేదీ శనివారం ప్రత్యేక 22–ఏ మేళా నిర్వహించనున్నట్లు కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి కె.ఆనందరావు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆర్డీవో మాట్లాడుతూ, ఆగస్టు 22న ఉదయం 11 గంటల నుంచి కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో ప్రత్యేక 22–ఏ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కొవ్వూరు డివిజన్ పరిధిలోని తొమ్మిది మండలాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 22–ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు లేదా పరిష్కరించాల్సిన అంశాలు ఉన్న అర్జీదారులు, తమ భూమికి సంబంధించిన అవసరమైన పత్రాలు, ఆధారాలతో మేళాకు హాజరై దరఖాస్తులు సమర్పించవచ్చని ఆర్డీవో తెలిపారు. దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. నిషేధిత జాబితాలో తమ భూములు ఉండటం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న అర్హత కలిగిన భూయజమానులు ఈ ప్రత్యేక మేళాను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆర్డీవో కె. ఆనందరావు సూచించారు.

## ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ఎస్సై ఎల్. శ్రీను నాయక్



**సీతానగరం, పెన్ పవర్, ఆగస్టు:20:**ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అందుకు ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు సహకరించాలని సీతానగరం ఎస్సై ఎల్.శ్రీను నాయక్ అన్నారు. మండలంలోని మిర్తిపాడు గ్రామంలో గురువారం నాడు పోలీసులవిస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని, నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామాల్లో యువకులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని, ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినట్లు అనుమానం ఉంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై గ్రామస్తులకు సూచించారు.


# క్వారీ ఏరియా అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**45 వార్డులో కొయ్యల రమణ ఆధ్వర్యంలో టీడీపీలోకి 100 మంది చేరిక**

**రాజమహేంద్రవరం , పెన్ పవర్, ఆగస్టు 20:**బడుగు, బలహీన వర్గాల నివసించే క్వారీ ప్రాంతా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు అన్నారు. ఈ ప్రాంతంలో సుమారు రూ.95 కొట్ల రూపాయలతో మంచినీటి సదుపాయాలు కల్పిస్తున్నా మన్నారు. శ్రీ కోటిలింగాల ఆలయం ధర్మకర్తల మండలి చైర్మన్ కోయ్యాల రమణ ఆధ్వర్యంలో వైసిపి పార్టీకి చెందిన సుమారు 115 మంది కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన సభ లో పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి పార్టీ కండవాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ, గత వైసిపి పాలనలో క్వారీ ప్రాంతంలో యువత పై అప్పటి నాయకుడు ఒకరు పోలీస్ కేసులు పెట్టి బెదిరించి వైసీపీ పార్టీలోకి చేర్చుకున్నారని, ఎన్నికల తర్వాత గాలికి వదిలేసారని విమర్శించారు. ఈ ప్రాంతంలోని ఆలయాలు, చర్చుల అభివృద్ధికి బి సి టి తరపున నిధులు సమకూరుస్తానని అన్నారు. కూటమీ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. ముందుగా కోయ్యాల రమణ మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా వార్డులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు సుమారు రెండు కోట్ల రూపాయలతో డ్రైనేజీలు, రోడ్లు, మంచినీటి, లైట్లు వంటి అభివృద్ధి పనుల చేశారని ,పుష్కరానికి మరిన్ని అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మాజీ ఎంపీ భరత్ ప్రచార ,ఆర్భాటాలకు పరిమితమయ్యారని, అభివృద్ధిని గాలికి వదిలేసారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదిరెడ్డి అప్పారావు, చల్లా శంకర్రావు, మొకమాటి సత్యనారాయణ, చిన్ని అనిల్ వడ్డీ కిషోర్, దాస్ గారు శివాజీ గారు గుర్రం రాజేష్ , గణేష్ , విజయ్ తదితరులు పాల్గొన్నారు



## ఆరోగ్యకరమైన సమాజాన్ని కోసం దోమలను నిర్మూలిదాం





**దోమల దినోత్సవం కార్యక్రమం లో డాక్టర్ తిరన్**

**గోకవరం పెన్ పవర్ ఆగష్టు 20:–**జి. కొత్తపల్లి పి.హెచ్.సి వైద్య సిబ్బంది డా. తిరన్, డా. నిఖిత పర్యవేక్షణ లో ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా గోకవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.సుధాకర్ రెడ్డి సమక్షంలో కాలేజ్ విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం మరియు అనంతరం మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు . "మనమందరం కలసి ముందుకు అడుగు వేస్తే దోమలను నిర్మూలించగలం,వ్యాధులను నియంత్రించగలం,ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలం అనే ఈ సంవత్సరం నినాదం తో ముందుకు వెళ్లాలని సర్. రోనాల్డ్ రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా అనేది ఆడ అనాఫిలిస్ దోమవలన సోకుతుందనే విషయాన్ని 1897ఆగస్టు 20న ప్రపంచానికి తన పరిశోధన ద్వారా తెలియపరచుట వలన ఆగస్టు 20వ తేదీ ని అంతర్జాతీయ దోమల నివారణా దినోత్సవం గా జరుపుతారని తెలిపారు.ఎమ్.పి. హెచ్.ఏ. పవన్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి ఫ్రై డే డ్రై డే కార్యక్రమం గురించి అవగాహన కలిగి సమాజానికి దోమల నిర్మూలనలో తమవశీతు కృషి చేయాలని డెంగ్యూ,మలేరియా,ఫైలేరియా,చికెన్ గున్య వంటి కీటక జనిత వ్యాధులు నిర్మూలనలో మంచి పాత్ర పోషించాలని సమిష్టి కృషి చేయాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమం లో కళాశాల లెక్చరర్స్ చైతన్య,జి. శ్రీనివాస్ వైద్య సిబ్బంది మోనిక,అరుణ, విశ్వనాథం,ప్రభావతి,వెంకటలక్ష్మి,పవన్,రమణ,ఎమ్. శ్రీనివాస్, అప్పారావు, ఆశాలు నాగలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు అందరికీ ఆదర్శం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్, ఆగస్టు 20;** మాజీ ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ జీలుగుమిల్లి మండలం చిర్రివారిగూడెంలో నిర్వహించిన ఆల్ ఇండియా పాస్టర్స్ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం జీలుగుమిల్లిలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. రాజ్యాంగం ద్వారా ప్రజలకు కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. విద్య, సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటాన్ని గుర్తుచేశారు. ఆయన ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ఐక్యంగా కృషి చేయాలని విజయ్ కుమార్ కోరారు. కార్యక్రమంలో అంబేద్కర్ ప్రెసిడెంట్ దారా మనోజ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ అరుణ్, బొంతు రామకృష్ణ, తలారి సతీష్, మెండం సంతోష్ కుమార్, మెండం భాస్కరరావు, అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న కాకినాడ రూరల్‌లో 'వన్ మంత్--వన్ విలేజ్--ఫోర్ విజిట్స్'



**కాకినాడ, పెన్ పవర్,ఆగస్టు 20:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు చేపట్టిన 'వన్ మంత్--వన్ విలేజ్--ఫోర్ విజిట్స్' కార్యక్రమాన్ని ఈ నెల 22వ తేదీన కాకినాడ రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో నిర్వహించే ఈ కార్యక్రమం ఈ నెల 21న ప్రభుత్వ సెలవు కారణంగా శుక్రవారానికి బదులుగా శనివారం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని అర్జీదారులు, డివిజన్, మండల స్థాయి అధికారులు గమనించాలని సూచించారు.రమణయ్యపేటలోని కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయంలో ఈ నెల 22న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుంచి నేరుగా ప్రజా సమస్యలపై అర్జీలు స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలపై అర్జీలు సమర్పించాలని కోరారు.డివిజన్, మండల స్థాయిలోని అన్ని శాఖల అధికారులు శనివారం ఉదయం 9.30 గంటలకే కాకినాడ రూరల్ ఎంపీడీవో కార్యాలయానికి విధిగా చేరుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు



**అంబాజీపేట, పెన్ పవర్, ఆగష్టు 20:**స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మేటి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు విచ్చేసి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి కంప్యూటర్ టెక్నాలజీని తీసుకొచ్చింది రాజీవ్ గాంధీ అని, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధికి చేశారని అన్నారు. చిన్న వయస్సులోనే రాజీవ్ గాంధీ భారతదేశం ప్రధానిగా యువతకు ఉద్యోగ అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానంలో తగిన విప్లవాత్మక మైన మార్పులను తెచ్చి భారతదేశమును ఇప్పటికీ అభివృద్ధి చెందే విధముగా చేసిన ఘనత స్వర్గీయ రాజీవ్ గాంధీకే దక్కుతుందని అని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమములో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు మాచవరపు శివన్నారాయణ, ములపర్తి మోహన్ రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మాయిల్ షరీఫ్, ఆదుర్తి నారాయణమూర్తి, మహమ్మద్ హబీబ్, ములపర్తి శ్యామలరావు, మహిళా నాయకురాలు కొల్లు సరోజిని తదితరులు పాల్గొన్నారు.

# భారత్ నా రెండో ఇల్లు: ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ షేన్ వాట్సన్

- భారత్‌ను తన రెండో ఇల్లుగా అభివర్ణించిన షేన్ వాట్సన్
- ఆస్ట్రేలియా కంటే ఇండియాలోనే ఎక్కువ ప్రేమ, మద్దతు పొందానన్న షేన్ వాట్సన్
- సిడ్నీలో భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో వ్యాఖ్యలు
- ఐపీఎల్ తన కెరీర్‌కు కీలక సమయంలో అద్భుతమైన వేదికనిచ్చిందని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా మాజీ స్టార్ ఆల్‌రౌండర్ షేన్ వాట్సన్ భారత్‌ను తన రెండో ఇల్లుగా అభివర్ణించాడు. సొంత దేశం ఆస్ట్రేలియా కంటే భారత్‌లోనే తనకు అత్యధిక ప్రేమాభిమానాలు, మద్దతు లభించాయని ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సిడ్నీలోని భారత కాన్సులేట్ నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సందర్భంగా వాట్సన్ ఈ వ్యాఖ్యలు చేశాడు. భారత్‌లో క్రికెట్‌ను ఆరాధించే వారు సంఖ్య ఆస్ట్రేలియా కంటే ఎంతో అధికమని షేన్ వాట్సన్ పేర్కొన్నాడు. "భారత్‌లో నన్ను ఎవరూ పెద్దగా విమర్శించలేదని భావిస్తున్నాను. అక్కడ నాకు ఎప్పుడూ లభించే మద్దతు మరువలేనిది. ఆస్ట్రేలియాలో రాణించినప్పుడు ప్రశంసలు దక్కేవి, కానీ విఫలమైనప్పుడు విమర్శలు తప్పేవి కావు" అని వివరించాడు. భారత్‌తో పాటు ఇక్కడి ప్రజలతో తనకు విడదీయలేని అనుబంధం ఉందని, తన వ్యక్తిగత జీవితం, కెరీర్‌పై భారత్ చెరగని ముద్ర వేసిందని కొనియాడాడు.

తాను 19 ఏళ్ల ప్రాయంలో తొలిసారి భారత్‌ను సందర్శించానని, అప్పటి నుంచి ఈ దేశం సాధిస్తున్న అద్భుత ప్రగతిని నిశితంగా గమనిస్తున్నానని వాట్సన్ గుర్తు చేసుకున్నాడు. తనకు భారతీయ శాఖాహార వంటకాలంటే ఎంతో మక్కువని కూడా వెల్లడించాడు.

2008లో ప్రారంభమైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్), తన కెరీర్ కీలక దశలో ఉన్నప్పుడు ఒక అద్భుతమైన వేదికను కల్పించిందని కృతజ్ఞత చాటుకున్నాడు. కాగా, వాట్సన్ ఐపీఎల్‌లో 2008 నుంచి 2020 వరకు రాజస్థాన్ రాయల్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, చెన్నై సూపర్ కింగ్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించిన విషయం తెలిసిందే.

# 12 ఏళ్ల ఎదురుచూపులకు బ్రేక్: శ్రీలంకతో రెండో టెస్టులో సారాంశ్ జైన్ అరంగేట్రం!






**హైదరాబాద్ పెన్ పవర్:** శ్రీలంకతో జరిగిన తొలి టెస్టులో భారత జట్టు 165 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ (ఔజ 2027) ఫైనల్ రేసులోకి దూసుకొచ్చింది. యంగ్ స్పిన్నర్ మానవ్ సుతార్ తన రెండో టెస్టులోనే 10/131 మైండ్ బ్లాకింగ్ ఫిగర్స్‌తో రచ్చ చేయగా, టీమిండియా స్టార్ స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్‌కు మాత్రం ఈ మ్యాచ్ తీవ్ర నిరాశనే మిగిల్చింది. రెండు ఇన్నింగ్స్‌లలో కలిపి కేవలం 25 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేసిన కుల్‌దీప్, ఓవర్‌కు 4.64 రన్ రేట్‌తో ధారాళంగా పరుగెచ్చి కేవలం ఒక్క వికెట్ మాత్రమే దక్కించుకున్నాడు. స్పిన్ ట్రాక్‌పై కుల్‌దీప్ ఈ స్థాయిలో తడబడటం ఇప్పుడు నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. కుల్‌దీప్ యాదవ్ పర్ఫార్మెన్స్‌పై మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా తన యూట్యూబ్ ఛానెల్‌లో సంచలన వ్యాఖ్యలు చేశాడు. ఇండియన్ టీమ్‌లో మిగతా స్పిన్నర్లతో పోలిస్తే కుల్‌దీప్ చాలా తక్కువ ఓవర్లు వేశాడు, పైగా భారీగా పరుగులు ఇచ్చాడు. రెగ్యులర్ ఛాన్సెస్ రావట్లేదనే సానుభూతి ఉన్నప్పటికీ, వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిన బాధ్యత అతనిపైనే ఉంది. ఈ ప్రదర్శన కుల్‌దీప్‌కు ఖచ్చితంగా ఒక వేకప్ కాల్.. ఇలాగే జరుగుతుంటే మేనేజ్‌మెంట్ ఎక్కువ కాలం సర్దుకుపోలేదంటూ కుల్‌దీప్ భవిష్యత్తు డైలామాలో పడిందన్నాడు.

**కుల్‌దీప్ ప్లేస్‌లో సారాంశ జైన్‌కు డెబ్యూ ఆఫర్?:**

రెండో టెస్టులో కుల్‌దీప్ స్థానంలో యంగ్ ఆఫ్‌స్పిన్నర్ సారాంశ జైన్‌ను బరిలోకి దించవచ్చని ఆకాశ్ చోప్రా అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం మన జట్టులో జడేజా, మానవ్ సుతార్ రూపంలో ఇద్దరు క్వాలిటీ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్లు ఉన్నారు. వీళ్లిద్దరూ వికెట్లు తీస్తూనే బ్యాటింగ్‌లోనూ మంచి కాంట్రిబ్యూషన్ ఇస్తున్నారు. ఇక లంక టీమ్‌లో లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఎక్కువగా ఉన్నందున, వెరైటీ కోసం ఒక ప్రాపర్ ఆఫ్ స్పిన్నర్‌ని టీమ్‌లోకి తెస్తే బాగుంటుందని చోప్రా చెప్పుకొచ్చాడు.

**రెండో టెస్టులో భారత్ ప్లేయింగ్ XI ఎలా ఉండబోతోంది? :**

శ్రీలంకతో జరగబోయే రెండో టెస్టులో టీమిండియా మేనేజ్‌మెంట్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు. కొలంబో వేదికగా జరిగే ఈ మ్యాచ్‌లో కుల్‌దీప్‌కు మరో అవకాశం ఇస్తారా లేక కొత్త వ్యూహాలతో సారాంశ జైన్‌ను మైదానంలోకి దించుతారా అనేది సస్పెన్స్‌గా మారింది. డబ్ల్యూటీసీ ఫైనల్ రేసులో ప్రతి మ్యాచ్ కీలకమైనందున, శుభ్‌మన్ గిల్ సేన ఎలాంటి తుది జట్టుతో బరిలోకి దిగుతుందో లేదో చూడాలి మరీ.

# క్రికెట్ ప్రసారాల్లో కొత్త విప్లవం.. ఫిఫా టెక్నాలజీతో ఇండియా-ఆఫ్ఘన్ సిరీస్!







**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగబోయే టీ20 సిరీస్, క్రికెట్ ప్రసారాల చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని లిఖించబోతోంది. సెప్టెంబర్‌లో జరగనున్న ఈ సిరీస్‌ను, ఇటీవలి ఫిఫా ఫుట్‌బాల్ ప్రపంచకప్ తరహాలో అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రసారం చేసేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ సిరీస్ ప్రసార హక్కులను దక్కించుకున్న ఐటీడబ్ల్యూ యూనివర్స్ సంస్థ, మునుపెన్నడూ లేని విధంగా వీక్షకులకు సరికొత్త అనుభూతిని పంచేందుకు సిద్ధమవుతోంది.

క్రిక్‌బజ్ కథనం ప్రకారం.. ఈ సిరీస్ ప్రసారాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురానున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత స్టెబిలైజ్డ్ కెమెరాలు, వాల్యూమెట్రిక్ ఫ్రీ-వ్యూపాయింట్ టెక్నాలజీ, అత్యాధునిక స్పైడర్‌క్యామ్, అల్ట్రా-మోషన్, సినిమాటిక్ స్టోరీ టెల్లింగ్ వంటి ఫీచర్లను తొలిసారిగా ఒక ద్వైపాక్షిక సిరీస్‌లో ప్రవేశపెట్టనున్నారు. వీటికి అదనంగా క్విడిచ్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ రూపొందించిన 'స్పాటియో' సిస్టమ్‌ను కూడా ఉపయోగించనున్నారు. ఈ టెక్నాలజీ సాయంతో డ్రోన్ ఫీడ్‌పై ఆగ్మెంటెడ్ రియాలిటీ గ్రాఫిక్స్‌ను జోడించి, ఆటగాళ్ల కదలికలను రియల్ టైంలో ట్రాక్ చేయవచ్చు. దీని ద్వారా ఫీల్డ్ ప్లేస్‌మెంట్, వ్యూహాలను చాలా వినూత్నంగా చూపించే అవకాశం ఉంటుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు జేమీ ఓక్‌ఫోర్డ్ దర్శకత్వం వహించనున్నారు. ఆయన 2002 నుంచి ప్రతి ఫిఫా ప్రపంచకప్‌లో పనిచేయడమే కాకుండా 2014 ఫుట్‌బాల్ ప్రపంచకప్ ఫైనల్‌కు కూడా డైరెక్టర్‌గా వ్యవహరించారు. "ఒక ద్వైపాక్షిక సిరీస్‌ను పూర్తిస్థాయి ఫిఫా ప్రపంచకప్ ప్రసార ప్రమాణాలతో నిర్మించడం ఇదే తొలిసారి. ప్రపంచకప్ ఫైనల్స్‌కు పనిచేసిన నిపుణులే ఈ సిరీస్‌కు పనిచేస్తారు" అని ఐటీడబ్ల్యూ యూనివర్స్ ఒక ప్రకటనలో పేర్కొంది. "ప్రేక్షకులకు మైదానంలో అత్యుత్తమ సీటులో కూర్చున్న అనుభూతిని అందించడమే మా లక్ష్యం" అని సంస్థ వ్యవస్థాపకుడు భైరవ్ శాంత్ స్పష్టం చేశారు. భారత్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య మూడు మ్యాచ్‌ల ఈ టీ20 సిరీస్ సెప్టెంబర్ 13, 15, 17 తేదీల్లో జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నింటికీ ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదిక కానుంది. కాగా, ఈ సిరీస్‌కు ఆఫ్ఘనిస్థాన్ జట్టు అధికారిక ఆతిథ్య జట్టుగా వ్యవహరిస్తుండటం విశేషం.



నిక్కీ తంబోలి ఆకర్షణీయమైన గ్లామరస్ లుక్

# అట్లీ అనుభవించిన ఒకే చిత్రం!



ప్రఖ్యాత దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన విజువల్ వండర్ -ది ఒడిస్సీ- సినిమాపై కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ ప్రశంసల జల్లు కురిపించారు. ఈ సినిమాను తాను థియేటర్‌లో అనుభవించిన తీరు గురించి చెబుతూ సోషల్ మీడియా వేదికగా సుదీర్ఘమైన భావోద్వేగ నోట్‌ను పంచుకున్నారు. సాధారణంగా మనం సినిమాలను చూస్తామని.. కొన్నింటిని మెచ్చుకుంటామని...కానీ కొన్ని సినిమాలు మాత్రం మనల్ని పూర్తిగా వేరే లోకానికి తీసుకువెళ్తాయని అట్లీ పేర్కొన్నారు. -ది ఒడిస్సీ- తనకు అలాంటి అద్భుతమైన అనుభూతినే అందించిందన్నారు. ఈ చిత్రంలో నోలన్ నరేషన్ విధానం ఎంతో ఆశ్చర్యకరంగా ఉందని అట్లీ అభిప్రాయపడ్డారు. సినిమాలో ప్రతీ విజువల్ ప్రత్యేకమైన భాషను కలిగి ఉంటుందని.. కెమెరా దృశ్యాలను చూపడమే కాకుండా కథలో మరో పాత్రలా ప్రయాణిస్తుందని తెలిపారు. అలాగే లూడ్విగ్ అందించిన సంగీతం సినిమా నేపథ్యానికి మాత్రమే పరిమితం కాలేదు. చూసేవారి రక్తంలోకి ఇంకిపోతుందంటూ సంగీత దర్శకుడి ప్రతిభను ఆకాశానికెత్తారు. థియేట్రికల్ అనుభవం గురించి మాట్లాడుతూ.. తాను థియేటర్‌లో ఎప్పుడూ అనుభవించని అడ్రినలైన్ రష్ ..ఇమ్మర్సివ్ ఫోర్స్‌ను ఈ సినిమా ద్వారా అనుభవించానన్నారు. ప్రేక్షకులు తమను తాము పూర్తిగా సినిమాకు అంకితం చేసుకునేలా చేసేదే అసలైన ఎపిక్ సినిమా అని -ది ఒడిస్సీ- సరిగ్గా అదే కోవకు చెందుతుందని అట్లీ అభివర్ణించారు. ఈ సినిమాను చూడటమే కాదు.. దానిని ఒక అనుభవంగా జీవించవచ్చని తెలిపారు. ఇంకా సినిమా చూడని ప్రేక్షకులకు అట్లీ ఓ సలహా కూడా ఇచ్చారు. ఈ విజువల్ వండర్‌ను కచ్చితంగా ఐమ్యాక్స్ స్క్రీన్లపైనే అనుభవించాలని కోరారు. సినిమా మనల్ని చుట్టుముట్టేలా? మనల్ని పూర్తిగా తనలోకి లాక్కునేలా ఐమ్యాక్స్ అనుభూతి ఉంటుందన్నారు. -కొన్ని సినిమాలు కేవలం చూడటానికి మాత్రమే ఉంటాయి. మరికొన్ని సినిమాలు అనుభవించడానికి మాత్రమే పుడతాయి- అంటూ అట్లీ పోస్టును ముగించారు.

దీంతో -ది ఒడిస్సి-కి మరింత హైప్ క్రియేట్ అవుతుంది. నచ్చిన విదేశీ చిత్రాలను ప్రోత్సహించడంలో టాలీవుడ్...కోలీవుడ్ డైరెక్టర్లు ఎప్పుడూ ముందుంటారు. కంటెంట్..మేకింగ్ నచ్చిందంటే? ఆ చిత్రాన్ని నిర్మొహమాటంగా ఆకాశానికి ఎత్తేస్తారు. ఇలాంటి సినిమాల విషయంలో దర్శక దిగ్గజం రాజమౌళి కూడా అంతే ఉత్సాంహం గా మాట్లాడుతుంటారు. ప్రస్తుతం ఈ ఇద్దరు దిగ్గజ దర్శకులు పాన్ వరల్డ్ మార్కెట్ ను టార్గెట్ చేసిన సంగతి తెలిసిందే. వారణాసిని రాజమౌళి 120 దేశాల్లో రిలీజ్ చేస్తుంటే? ఆ సినిమా ఫలితం చూసి రాకాను అంతకు మించి భారీ ఎత్తున రిలీజ్ చేయాలని అట్లీ ప్లాన్ చేస్తున్నారు.



యాషిక ఆనంద్ షీర్ బ్లాక్ గౌన్‌లో స్టన్ చేసింది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers, Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At 1-17-1, Badeti Ramana Street, Near Mla House, 30th Word, Thadepalligudem , Editor Gantyada Apparao. PRGI Registration No. "APTEL/25/A2834, E-Mail : Editorpenpower@Gmail.Com, Mobile: 9059465965